Date: 7th June, 2025

# Report on World Environment Day

The NSS Unit of NNRG has conducted **World Environment Day** on 5th June 2025 as part of which a rally was held from NNRG Campus to Venkatadri Township to create awareness on environmental protection and its impact on well-being of the society. The programme was organized with the intention to make the students and local public understand the importance of protecting the environment by planting trees, using public transport, disposing the waste in proper manner, not to be part in any action that pollutes the environment. The NSS volunteers and students moved together as a rally by raising slogans on environmental protection.

The members of management, deans of various schools, heads of the departments, teaching and non-teaching faculty, NSS volunteers and students actively participated in the programme as a social initiative to make our living place more sustainable and environment friendly. Around one hundred eighty members including 154 students and 26 faculties have attended the programme.

World Environment Day 2025 **that clearly aligns with the** United Nations Sustainable Development Goals (SDGs)**, particularly those related to the environment, such as:**

- SDG 13: Climate Action
- SDG 15: Life on Land
- SDG 14: Life Below Water
- SDG 12: Responsible Consumption and Production
- SDG 6: Clean Water and Sanitation
- SDG 7: Affordable and Clean Energy
- SDG 11: Sustainable Cities and Communities

The Director, Vice-chairman, Deans and HoDs motivated the students to engage in social development activities and they also emphasized the role to be played by each of us in protecting our environment.

NSS Programme Officers Director

(M. Sateesh Kumar Reddy & B. Krishna)







MAHA
CEMENT
BUILD IT STRONG
SAGAR
World Environment Day


NALLA NARASIMHA REDDY
Education Society's Group of Institutions - Integrated Campus
NNRG
World Environment Day
On 05-06-2025
Organised by
NSS Unit - NNRESGI
ADITI
POLY CLINIC
DIAGNOSTICS
SPINE CARE
Narapally

సాక్షి

# పర్యావరణ పరిరక్షణకు సమష్టి కృషి

● ఘనంగా పర్యావరణ దినోత్సవం ● 'ఒక మార్పు – అభివృద్ధికి మలుపు' పేరుతో అవగాహన ర్యాలీ

**ఘట్‌కేసర్:** 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వనమహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గురుకుల్ క్రీడా మైదానంలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ×ఒక మార్పు–అభివృద్ధికి మలుపు₹ అనే నినాదంతో గురుకుల్ కళాశాల నుంచి ఈడబ్ల్యూఎస్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి, రెవెన్యూ అధికారి కవిత, స్వయం సహాయక సంఘాల సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**మేడ్చల్‌రూరల్:** పర్యావరణ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ పూడూరు గ్రామంలోని శివాలయంలో పైపులైన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కంపెనీ ఏరియా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఇన్‌చార్జ్, సీనియర్ జనరల్ మేనేజర్ రామ్‌నర్సింహ, మున్సిపల్ సిబ్బంది మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సురేష్‌గౌడ్, కంపెనీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు

**నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో..**

**పోచారం:** చౌదరిగూడలోని నల్ల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని నినాదాలు చేశారు. కళాశాల డైరెక్టర్ డా.సీ.వీ.కృష్ణారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ సతీష్‌కుమార్, కో– ఆర్డినేటర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో..**

**కీసర:** రాంపల్లి జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ హాజరై ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. హెచ్‌ఎం. సుశీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




ఘట్‌కేసర్ వనమహోత్సవం ర్యాలీలో ఇన్‌చార్జ్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి




అవగాహన ర్యాలీలో విద్యార్థులు



రాంపల్లి జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో..

06/06/2025 | Hyderabad(Medchal) | Page : 11
Source : https://epaper.sakshi.com/